సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

తానూర్, ఫిబ్రవరి, 19: మండలం లోని జవులా(కే)లో సోమవారం వైస్ ఎంపీపీ జెల్లావార్ చంద్రకాంత్ రూ .4 లక్షలతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణపు పనులు నాణ్యతగా ఉండాలన్నారు. సకాలంలో పనలును పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు గోవిందపటేల్, భైంసా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ దత్త రాంపటేల్, మాజీ సర్పంచ్ బావురావ్‌పటేల్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 19 : జిల్లా స్థాయి సబ్ జూనియర్ బాలబాలికల ఎంపిక పోటీలను సోమవారం నిర్మల్ పట్టణంలో నిర్వహించారు. పోటీల ప్రారంభోత్సవానికి జిల్లా క్రీడల అధికారి నఫేఖాన్ ముఖ్యఅతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. వివిధ కేటగిరీల్లో నందిని, కీర్తన, అనుకి, శ్రుతి, రిత్విత, అశ్విని, సుజల, నిఖిత, సౌర్యన్ రెడ్డిలు ఎంపికయ్యారని జిల్లా బాక్సింగ్ సెక్రటరీ చందుల స్వామి తెలిపారు. ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను అభినందించారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలల్లో వీరు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో కేజీబీవీ టీచర్స్ గీతారాణి, కోచ్‌లు మనీష, శ్రీజ బాక్సింగ్ అధ్యక్షుడు శ్రీధర్, సెక్రటరీ శేఖర్ ఉన్నారు.

హరిత నిధి పరిశీలన

నర్సాపూర్ జి ఫిబ్రవరి 19: మండల కేంద్రంలోని హరితనిధి నర్సరీని సోమవారం పిసీసీఎఫ్ దోబ్రియాల్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎండాకాలం ప్రారంభం అవుతున్నందున మొక్కల పెంపకంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సాసీసీఎఫ్ సర్వానన్,డీఎఫ్‌వో రామకృష్ణ, ఎఫ్ఆర్‌వో రమేశ్ రావ్, ఇర్ఫానొద్దీన్, ఎఫ్ఎస్‌వో అలేఖ్య, ఎఫ్‌బీవో అనుపమ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కుంటాల, ఫిబ్రవరి, 19 : మండలం లోని లింబా (బీ)లో సోమవా రం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను సీజ్ చేసి తహసీల్దార్‌కు అప్పగించినట్లు ఎస్ఐ హన్మండ్లు తెలిపారు.

భైంసా కవికి సన్మానం

భైంసా, ఫిబ్రవరి, 19: బాసర నిర్మల అంజయ్య సిద్ధాంతి సిద్ధాశ్రమం సరస్వతి, స్తూప కోటి పార్థివ లింగ స్తూప సహిత ద్వాదశి జ్యోతిర్లింగాల ఆశ్రమంలో జరిగిన అష్టావధాన కార్యక్రమంలో పాల్గొన్న భైంసా కవి జాదవ్ పుండలిక్ రావు పాటిల్‌కు ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షుడు అంబికానాథ శర్మ సన్మానించారు. అష్టావధానంలో పాల్గొన్నందుకు అవధానిగా ఎంవీ పట్వర్ధన్, పృచ్ఛకుల డాక్టర్ కోవెల శ్రీనివాస చార్య , పొందిడి పురుషోత్తంరావు, కడారి ధశరథ్, పీసర శ్రీనివాస్‌గౌడ్, గంగుల చిన్నన్న, పోతన్న, బసవ రాజు, కవయిత్రి, ఆవుల చంద్రకళ, తెలుగు, సాహిత్య, అభిమానులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆహ్వానం

కుంటాల, ఫిబ్రవరి, 19: మండల కేంద్రంలోని గజ్జలమ్మ ఆలయ వార్షికోత్సవాలు ఈ నెల 21,22 23 తేదీల్లో జరగనున్నాయి. ఈ కార్యక్రమాలకు హాజరు కావాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, మాజీ ఎమ్మెల్యేలు గడ్డిగారి విఠల్‌రెడ్డి, నారాయణరావు పటేల్‌ను సోమవారం కలిసి ఆహ్వానించినట్లు ఆలయ సమితి సభ్యులు తెలిపారు. గొడిసెల రమేశ్‌గౌడ్, శివ, వెంకట్‌రావు, గజేందర్, రఘు, గోవర్ధన్, గజ్జారాం ఉన్నారు.

కేసు నమోదు

లక్ష్మణచాంద, ఫిబ్రవరి 19 : భర్త్‌డే పార్టీ పేరుతో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత డీజే పెట్టుకుని డ్యాన్స్ చేస్తూ, పోలీసు సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పుట్టిన రోజు వేడుకల పేరుతో లక్ష్మణచాంద గ్రామానికి చెందిన డీజే నిర్వాహకుడు ఎర్రబోయిన సందీప్, ఎడ్డింగి ముత్యం, నరేందర్, ఉదయ్, లక్ష్మణ్‌లు డీజేతో రోడ్డుపై డ్యాన్స్‌లు చేశారు. పోలీసులు ఎంత వారించినా వినకపోగా, వారి విధులకు ఆటంకం కలిగే విధంగా ప్రవర్తించారు. దాంతో వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. వేడుకల పేరుతో ఇతరులకు ఆటంకం కలిగిస్తే చటరీత్యా చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు.

అడవి పందుల దాడిలో మొక్కజొన్న పంట ధ్వంసం

కుంటాల, ఫిబ్రవరి, 19: మండలం లోని లింబా (కే)లో ఒకటిన్నర ఎకరంలో వేసిన మొక్కజొన్న పంటను ఆదివారం అడవి పందులు నాశనం చేశాయని రైతు ముదేడం శంకర్ వాపోయాడు. దీంతో రూ. లక్ష వరకు పంట నష్టం జరిగిందని రైతు తెలిపాడు. ప్రభుత్వం తనకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరాడు.

నిర్మల్ టౌన్ : శివాజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

ముధోల్‌లో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి పూజలు చేస్తున్న పలువురు

బిజ్జూర్‌లో శివాజీ మహారాజ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

కుభీర్ : గోడాపూర్‌లో నివాళులర్పిస్తున్న యువత

ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లాలో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. హిందూవాహిని, ఛత్రపతి శివాజీ మహరాజ్ సేవా సమితి , మరాఠా సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల మహిళలు, యువతులు, యువకులు ర్యాలీలు తీశారు. శోభాయాత్రలో కళాకారుల గుర్రపు విన్యాసాలు, యువకుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఆయా గ్రామాల్లో ఛత్రపతి శివాజీ విగ్రహాలను ఆవిష్క రించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు.

● ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసా, ఫిబ్రవరి, 19 : భైంసా పట్టణం లోని హిందూ వాహిని, ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీ మహారాజ్ చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు. అన్నారు. కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి అధ్యక్షులు బాజీరావు, హిందూ వాహిని నాయకులు ఆకుల రంజిత్, చింత పండు మహేష్, విజయ్, నవనీత్ పటేల్, ఆకాష్ పటేల్, బాలాజీ సూత్రావే, హన్మంత్ రావు పటేల్, బోస్లే గంగాధర్, హిందూ వాహిని నాయకులు , బీజేపీ నాయకులు తాడేవార్ సాయినాథ్, సోలంకి భీంరావు, తూమోల్ల దత్తాత్రి పాల్గొన్నారు.

● కుంటాలలో..

కుంటాల, ఫిబ్రవరి, 19 : మండలంలోని అందకూర్, కుంటాల, పెంచికల్‌పాడ్, ఓలా తదితర గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సొసైటీ మాజీ చైర్మన్ జుట్టు లక్ష్మణ్, జక్కుల గజేందర్, సోమ కిషన్, తాటిశివ, తోటరఘు, భూమన్న, లింబా(కే) బీఆర్ఎస్ నాయకులు అశోక్‌రెడ్డి, ఆనంద్‌రావు, గిరీశ్, సత్యం, శ్రీకర్‌రెడ్డి, ఓలాలో వేముల సాయి, మహేందర్, శరత్‌గౌడ్, అందకూర్‌లో ఎర్రోజు ప్రశాంత్, రామారావు, భోజన్న, హిందూవాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

● ముధోల్‌లో..

ముధోల్, ఫిబ్రవరి, 19: వ్యాప్తంగా శివాజీ మహారాజ్ జయంతిని హిందూవాహిని, మరాఠా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయం నుంచి గాంధీచౌక్, బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున శోభాయాత్రను నిర్వహించారు. ఈ శోభాయాత్రలో గుర్రాలు చేసిన విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. శోభాయాత్రలో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ముధోల్ సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ సాయికిరణ్ బందోబస్తును నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, మండల ఇన్‌చార్జి రమేశ్, నాయకులు మదన్ మోరే, సంతోష్, రోల్ల రమేశ్, సాయితో పాటు హిందూవాహిని కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ముధోల్‌లో ర్యాలీని ప్రారంభిస్తున్న నాయకులు

● తానూర్‌లో..

తానూర్, ఫిబ్రవరి, 19 : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని ట్రాక్టర్‌పై ఉంచి డీజే చప్పుళ్ల మధ్య యువకులు నృత్యం చేస్తూ గ్రామంలో శోభాయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో తానూర్ హిందు వాహిని అధ్యక్షుడు రెంజర్ల ప్రసాద్ మాజీ సర్పంచ్‌లు జాదవ్ మాదవ్‌రావ్ పటేల్, దార్మోడ్ రాములు, నాయకులు శివాజీపటేల్, డైరెక్టర్ పుండ్లిక్, తానాజీపటేల్, గోవింద్‌పటేల్, భగవాన్‌పవార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

● లోకేశ్వరంలో..

లోకేశ్వరం, ఫిబ్రవరి, 19 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుభాష్ పటేల్, సాయరెడ్డి, సునీల్ పటేల్, బండు పటేల్, సంజీవ్, రాజు పటేల్, వెంకట్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

● సోన్‌లో..

సోన్, ఫిబ్రవరి 19: నిర్మల్, సోన్ మండలంలోని ఆయా గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. నిర్మల్ మండలంలోని వెంగ్వాపేట్, ముఠాపూర్, చిట్యాల్, రత్నాపూర్‌కాండ్లీ, మేడిపెల్లి, నీలాయిపేట్, సోన్, మాదాపూర్, పాక్‌పట్ల, న్యూవెల్మల్ బొప్పారం, తదితర గ్రామాల్లోని శివాజీ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

● శివాజీ సేవలు చిరస్మరణీయం

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 19 : దేశం కోసం దర్మం కోసం చత్రపతి శివాజీ చేసిన పోరాటాలు, సేవలు చిరస్మరణీయమని మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ అన్నారు. పట్టణంలోని శివాజీ చౌక్‌లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శంకర్ రావు తదితరులున్నారు.

● నిర్మల్‌లో..

నిర్మల్ టౌన్, ఫిబ్రవరి19: హిందూ సామ్రాజ్యస్థాపన లక్ష్యంగా పనిచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు.పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు శివాజీ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం నిర్మల్‌లో బైక్ ర్యాలీ నిర్వహించారు. నాయకులు అంజు కుమార్‌రెడ్డి, రావుల రాం నాథ్, అయ్యన్నగారి భూమయ్య, రాజేశ్వర్‌రెడ్డి, రాజేందర్, శంకరపతి, అతివేలు, అర వింద్, శ్రావణ్‌రెడ్డి, విలాస్, జనార్ధన్, నారాయణగౌడ్ పాల్గొన్నారు.

● కుభీర్‌లో..

కుభీర్, ఫిబ్రవరి 19 : మండలకేంద్రంతో పాటు మండలంలోని ఆయా గ్రామాలల్లో వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో శోభాయాత్ర, ర్యాలీలు నిర్వహించారు. ముందుగా శివాజీ చిత్ర పటాలకు, విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● సత్తనపల్లిలో..

ఖానాపూర్ రూరల్, ఫిబ్రవరి 19: మండలంలోని సత్తనపల్లిలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. యువత శివాజీ అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఇబ్రహీం, బక్కన్న, గుమ్ముల రమేశ్, సురేందర్ అమృనాయక్, అల్లి మల్లేశ్, రాజమల్లయ్య, దామెర శ్రీనివాస్, గంగారెడ్డి, రాకేశ్, మహేశ్, అర్జున్, అభి, రాము, మధు, మను, మనోజ్, విజయ్ శేఖర్, పున్నంలు పాల్గొన్నారు.

● భైంసాలో..

భైంసాటౌన్, ఫిబ్రవరి, 19: మండలంలోని ఆయా గ్రామాల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. బిజ్జూర్‌లో శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రామారావు పటేల్ పాల్గొని మాట్లాడారు. హైందవ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ నలుమూలలా చాటి చెప్పిన మహావీరుడు శివాజీ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు రాంకుమార్, సాయరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఈశ్వర్ దగ్గే, చాకేటి లస్మన్న, సంజీవ్ పటేల్, ఉపాధ్యాయులు కృష్ణ, భూమారెడ్డి, ధర్మాగౌడ్ పాల్గొన్నారు.

● పెంబిలో..

పెంబి,ఫిబ్రవరి 19 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఛత్రపతి శివాజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి, విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు స్వప్నిల్ రెడ్డి, వెంకటేశ్, భజరంగ్ దళ్ నాయకులు పాల్గొన్నారు.

● శివాజీ విగ్రహం ఆవిష్కరణ

దస్తురాబాద్, ఫిబ్రవరి 19: మండల కేంద్రంలో హిందూ వాహిని ఫౌండర్స్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణను అత్యంత వైభవంగా నిర్వహించారు.అంతకుముందు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహం నుంచి గ్రామంలోని పలు విధుల గుండా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మండలంలోని రేవోజీపేట గ్రామంలోని ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి పూలమాల వేసి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సింగరి కిషన్, వైస్ ఎంపీపీ భూక్యా రాజు నాయక్,నాయకులు సంతపూరి శ్రీనివాస్, నిమ్మతోట శివయ్య, కొడిమేల లక్ష్మణ్, గాజర్ల రాజేశం, సిర్ప సంతోశ్, ఛత్రపతి శివాజీ యూత్, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


కుంటాల: అందకూర్‌లో

పెంబిలో నివాళులర్పిస్తున్న నాయకులు

ముధోల్: శోభాయాత్రలో గుర్రాల విన్యాసాలు

దస్తురాబాద్‌లో ఛత్రపతి శివాజీ విగ్రహ ఆవిష్కరణలో ప్రజాప్రతినిధులు,యువకులు

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

సోన్, ఫిబ్రవరి 19: మండలంలోని అభ్యాస గురుకులం విద్యార్థులు ఆదివారం బెల్లంపల్లిలో నిర్వహించిన 2వ జాతీయ కరాటే చాంపియన్ షిప్‌లో ప్రతిభ కనబర్చి మొదటిస్థానంలో నిలిచి బంగారు పతకాలను సాధించారు. గుమ్ముల శైలజ, ఇందూరి సంజయ్, కొత్తకాపు అభివరుణ్, బర్మ సృజన్, బర్మ ధనుష్, నీలం మైక్షిత్‌లు కరాటేలో కాటస్ విభాగంలో ప్రతిభ కనబర్చి మొదటిస్థానంలో నిలిచారు. అదేవిధంగా కంచరి శాన్విక, ఇలాసారం శ్రీనిధి, ఎల్లుల సిద్దార్థలు తృతీయ స్థానంలో నిలిచి కాంస్య పతకాలు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్స్ చిరంజీవి, భూషణ్‌లను అభినందించారు.

బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

భైంసా, ఫిబ్రవరి, 19 : విజయ్ సంకల్ప యాత్రలో భాగంగా మంగళవారం భైంసాకు అస్సాం సీఎం హేమంత్ విశ్వశర్మ రానున్నందున ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో జరిగే సభా స్థలిని సోమవారం ఎస్పీ జానకి షర్మిల పరిశీలించారు. ఇప్పటికే రెండు రోజుల నుంచి అస్సాం సీఎం సెక్యూరిటీ, ఎస్పీ, ఏఎస్పీలు భైంసాలోనే మాకాం వేసి బందోబస్తును పరిశీలిస్తున్నారు. అంతేగాకుండా సీఎం సభాస్థలితో పాటు మధ్యాహ్న భోజన విషయమై బీజేపీ నాయకులను అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, భైంసా సీఐ రాజారెడ్డి ఉన్నారు.

దాడులు చేయడం తగదు

కడెం,ఫిబ్రవరి 19 : క్రైస్తవ మందిరాలపై దళిత విశ్వాసులపై కొందరు మత చందావాసులు దాడులు చేయడం తగదని ఖానాపూర్ డివిజన్ ఫాస్టర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే ప్రశాంత కుమార్ అన్నారు. సోమవారం కడెంలోని ఇమాన్యూయల్ చర్చిలో ఫాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఫాస్టర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 13న హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్న శంకరపల్లి మండలం జాన్వాడలోని క్రైస్తవ మందిరంపై దళిత విశ్వాసులపై కొందరు మత చందావాసులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండ కఠిన చర్యలు తీసకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షుడు శ్యాముల్,ప్రధాన కార్యదర్శి ఎల్ రాజబాబు, కోశాధికారి జే ఏసుదాసు, సంయుక్త కార్యదర్శి బెనిన్, సభ్యులు జాషువా లాజర్స్, భాగ్య శేఖర్, నర్సింగరావు, రాజన్న, జాన్ మినయ్, ఆహారన్, రవిలు, తదితరులు పాల్గొన్నారు.

బోనాలతో మల్లన్న ఆలయానికి వెళ్తున్న మహిళలు

బోనమెత్తిన గొడిసేర్యాల

దస్తురాబాద్, ఫిబ్రవరి19 : మండలంలోని గొడిసేర్యాలలో 2 రోజుల నుంచి యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మల్లన్న పట్నాల పండుగ కొనసాగుతున్నది. ఈ సందర్భంగా సోమవారం ప్రతి ఇంటి నుంచి ఒక్క బోనం తీసి మల్లన్న స్వామికి సమర్పించారు. పెద్ద సంఖ్యలో మహిళలు నెత్తిన బోనాలతో ఒగ్గు కళాకారుల డప్పు చప్పుళ్లతో ఆటాపాటలతో ర్యాలీగా మల్లన్న స్వామి ఆలయానికి చేరుకొని బోనాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయం వద్ద ఒగ్గు కళాకారులు పట్నం వేసి స్వామి వారి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. ఒగ్గు మల్లేశ్ కళాబృందం చేసిన నృత్యాలు, విన్యాసాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, గ్రామపెద్దలు, యాదవ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అసలైన దోషులను అరెస్టు చేయాలి

కుభీర్, ఫిబ్రవరి 19 : ఈనెల 15న కుభీర్‌లో చౌహాన్ అవినాశ్ అనే గిరిజన యువకుడిపై ఓవర్గానికి చెందిన పలువురు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. కాగా ఆదివారం కేవలం నలుగరిపై మాత్రమే కేసు నమోదు చేసి అసలైన వారిని వదిలిపెట్టడంతో సోమవారం మండలంలోని ఆయా గిరిజన, తండాల నుంచి వేలాది మంది గిరిజన యువకులు తరలి వచ్చి బైక్ ర్యాలీ నిర్వహించి ఆందోళన చేశారు. పలు కూడళ్లలో బైఠాయించి ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 40 మంది దాడి చేస్తే నలుగురిపై కేసులు చేసి అసలైన వారిని వదిలేయడం ఎంతవరకు సబబని నాయకులు ప్రశ్నించారు. ఇది బాధాకరమని వెంటనే దాడి చేసిన వారందరిపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని లేకపోతే జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడుతామని తహసీల్దార్ సోముకు వినతి పత్రం అందజేశారు.

తుది ఓటరు జాబితా విడుదల

వీసీలో పాల్గొన్న కలెక్టర్, అదనపు కలెక్టర్లు

● రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

నిర్మల్‌టౌన్, ఫిబ్రవరి 19: భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఓటరు జాబితా సవరణ కార్యక్రమం రూపొందించామని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. హైదరాబాద్ నుంచి సోమవారం ఆయా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ, స్వీప్ ఓటింగ్ అంశాలపై సమీక్షించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024లో వచ్చిన దరఖాస్తులన్ని పరిశీలన చేసి తుది జాబితాను అధికారికంగా ప్రకటించామన్నారు. రాజకీయ పార్టీలు, నాయకులు దీనికి సహకరించాలన్నారు. అర్హులైన వారికి ఓటు హక్కు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అశిష్ సంగ్వాన్, అదనపు కలెక్టర్లు ఫైజన్ అహ్మద్, కిశోర్‌కుమార్, తదితరులున్నారు.

నేడు సేవాలాల్ జయంతి

నిర్మల్ టౌన్.ఫిబ్రవరి19: నిర్మల్ జిల్లాకేంద్రంలోని అయ్యప్ప హరిహర క్షేత్రం మల్లన్న గుట్ట జగదాంబాదేవి ఆలయంలో మంగళవారం సంత్‌సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం నాయకులు తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే ఈ వేడకలకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యకమానికి స్థానిక ఎమ్మెల్యేలు, కలెక్టర్ అధికారులు బంజార సంఘం నాయకులు హాజరు అవుతారన్నారని చెప్పా రు. సోమావారం వేడుకల ఏర్పాట్లను ఆ సంఘం నాయకుల పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు తుకారాం నాయక్, రమేశ్‌నాయక్, బలిరాం నాయక్, గోవింద్‌నాయక్, రాజేందర్ నాయక్ ఉన్నారు.

విద్యార్థులకు గుణాత్మకమైన విద్యనందించాలి

● ఎమెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

నిర్మల్ అర్బన్, ఫిబ్రవరి 19: విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని నిర్మల్ ఎమెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం నిర్మల్ పట్టణంలోని జుమ్మారాత్‌పేట్ పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి పాఠశాలకు సకాలంలో హాజరుకావాలన్నారు. రానున్న పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమెల్యే

విద్యార్థులకు అవగాహన

సోన్, ఫిబ్రవరి 19: మార్చిలో నిర్వహించే పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులు ఒత్తిడికి దూరంగా ఉండి ప్రశాంతంగా చదువుకోవాలని నిర్మల్ వైద్యులు డాక్టర్ సురేశ్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సంసిద్ధతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిరోజు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను వింటూ పరీక్షలంటే భయం వీడాలన్నారు. దీంతో పాటు ఆరోగ్యం బాగుంటేనే పరీక్షలు బాగా రాయగలుగుతారని పేర్కొన్నారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్ సంతోష్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో పోటీకి సిద్ధం

కుంటాల, ఫిబ్రవరి, 19 : అధిష్ఠానం అవకాశమిస్తే కాంగ్రెస్ తరపున ఆదిలాబాద్ ఎంపీ స్థానానికి పోటీ చేయడానికి సిద్ధమని విశ్రాంత పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జాదవ్ రామ్‌కిషన్ నాయక్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మండలంలో పర్యటించి స్థానిక కాంగ్రెస్ నాయకులను కలిసి తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు కౌసర్ ఆదిలాబాద్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్సీసెల్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు శంకర్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి కొంపెల్లి చంద్రయ్య, సోసైటీ మాజీ చైర్మన్ జుట్టు లక్ష్మణ్, పార్టీ మైనార్టీ నాయకులు యూనిస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్, కార్యకర్తలు శ్రీధర్, భోజన్న, జలన్న, నవీన్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం

దిలావర్‌పూర్ ఫిబ్రవరి 19: మండలంలోని గుండంపల్లిలో దేవదాయశాఖ నిధులతో నిర్మించిన వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సోమవారం ప్రారంభమైంది. వార్షికోత్సవంలో భాగంగా పండితుడు సంజయ్‌శర్మ ఆధ్వర్యంలో మొదటి రోజు గౌరి గణపతి పూజ, రక్షబం